కర్నూలు | నంద్యాల
వార్త
29 మే , 2023 సోమవారం పేజీలు 4

ముఖ్యమంత్రి పర్యటన మార్పు ..

సీఎం ఢిల్లీ పర్యటనలో జాప్యమే కారణం

30వ తేదీ కాకుండా జూన్ ఒకటో తేది పర్యటన

కర్నూలు, మే 28, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు జిల్లా పర్యటన లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈనెల 30వ తేదీన కర్నూలు జిల్లా పత్తికొండకు సీఎం జగన్ రావాల్సి ఉంది. అయితే ఆయన పర్యటనను రెండు రోజులు తర్వాతకు మార్పు చేశారు. ఈనెల 30వ తేదీ రావాల్సిన సీఎం జగన్మోహన్ రెడ్డి జూన్ నెల ఒకటవ తేదీ కర్నూలు పర్యటనకు రానున్నారు. ఇందులో జిల్లాలో పరిస్థితులు గాని అధికారులు ఏర్పాట్లు గాని ఎలాంటి కారణం కాదు. ఇప్పటికే సీఎం ప్రోగ్రాంకు సంబంధించి అన్ని కార్యక్రమాలు పూర్తి చేశారు. మండు వేసవిలో సైతం జిల్లా కలెక్టర్ సృజన, ఎస్పీ కృష్ణ కాంత్‌ల బృందం పత్తికొండలో పర్యటించి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే ప్రస్తుతం సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఆందులో జాప్యం జరిగే అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. దీంతో కర్నూలు జిల్లా పర్యటన మార్పు చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సృజన ఆదివారం రాత్రి ఒక పత్రిక ప్రకటనలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ పర్యటన ఈనెల 30న కాకుండా జూన్ 1వ తేదీన ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

చెట్టు దిగనంటున్న.. నిమ్మ..!

ఈ వేసవిలో నిమ్మకు ఉన్న విలువ ఏ పండుకు కానరాదనే చెప్పాలి.. ముఖ్యంగా ఈ నిమ్మ చెట్టు దిగనంటోంది.. ఎందుకంటే రోజురోజుకు నిమ్మకాయను అందుకోలేక పోతున్నాడు మధ్యతరగతి సామాన్యుడు.. దీంతో నిమ్మ పేరు చెబితేనే అమ్మో అంటూ చతికిల పడుతున్నాడు.. ఇక "నిమ్మపండు.. ఆరోగ్యం మెండు అనే సూక్తి.. నిమ్మపండు.. ధరలు మండు అన్నట్లుగా మారింది.. శరీరానికి 'సి' విటమిన్ ఇచ్చి రోగనిరోధక శక్తి పెంచే పులుసు నిమ్మ ఇప్పటి వరకు సామాన్యుడికి అండుబాటులో ఉండే ఔషధ గుణం కలిగిన పండుగా ఉండేది.. ఇప్పుడది సామాన్యులకే కాదు ఎగువ మధ్య తరగతి వారికి కూడా అందుబాటులోకి రానట్లు కాయ సైజును బట్టి మార్కెట్‌లో రూ.6 నుంచి రూ.10 వరకు పలుకుతూ నిమ్మ ఏకంగా పదిరూపాయలుగా మారింది.

కోసిగి ప్రభాతవార్త

ఎండలు బాగా ముదరడంతో శీతల పానీయాల్లో, చక్కెర నీళ్లలో నిమ్మరసం, నన్నారి షరబత్‌లలో నిమ్మరసం, మజ్జిగలో నిమ్మరసం, తేనీరు లాంటి పానీయాల్లో ఎక్కువగా నిమ్మ పులుసు వాడుతుంటారు.. వీటితో పాటు సీజన్‌తో పనిలేకుండా సలాడ్స్‌లోన, బిర్యానీ లోనూ, నాన్‌వెజ్ స్పైస్ కర్రీస్‌లోనూ నిమ్మకాయ దబ్బలు పిండుకుని తినే సంస్కృతి కూడా బాగా పెరిగింది.. ఇలా నిమ్మ రసానికి డిమాండ్ ఉండటం వేసవిలో మరింతగా నిమ్మకాయల అవసరం ఏర్పడింది.. ఈ నేపథ్యంలో పెరుగుతున్న ఎండలతో పాటు నిమ్మ ధరలు ఎనిమిది కొక్కటి లేదా రూ.10లు పలుకుతుండడంతో నిమ్మ సామాన్యులకు అందని ద్రాక్షపండులా మారింది".. పులుసు నిమ్మకు ప్రతి వేసవిలోను ధర పెరుగుతుంది.. కాకపోతే శీత కాలంలో ఉండే ధర కంటే ఒక్కింతనో రెండింతలో పెరగడం చూస్తూ వచ్చాం..కానీ ఈ ఏడాది నాలుగు నుండి ఐదింతలు పెరిగాయి.. ఆదోని జాన్సీరాణి హోలొసేల్ మార్కెట్‌లో అయితే ఒక్కొ కాయ ధర రూ.8 నుంచి 10 రూపాయలకు నాణ్యతను బట్టి విక్రయిస్తున్నారు.. ఇవి కూడా అంతంత మాత్రం నాణ్యతగానే ఉంటున్నాయి.. రైతులు పండించిన తోటల వద్ద నుంచి నిమ్మకాయలు తెచ్చిన తర్వాత వాటిని గ్రేడింగ్ చేస్తారు.. నాణ్యమైనవి ఎక్కువ శాతం ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు..ముఖ్యంగా జిల్లాలో పంట తగ్గడం ఇతర ప్రాంతాలకు రవాణా కూడా బాగా డిమాండ్ ఉండటంతో నిమ్మకాయలకు ఈ స్థాయిలో ధర పెరిగింది.. తోట వద్దే ప్రస్తుతం 800 కాయలను రూ.4 వేల నుండి నాలుగున్నర వేలతో వ్యాపారులు కొంటున్నారంటే అక్కడే రూ.6లు కాయ పలుకుతోంది.. వీటికి రవాణా ఖర్చులు, రెండు మూడు దశలలో లాభాలు కలుపుకుంటే కాయ సైజును బట్టి రూ.10 ధర పలకడం జరుగుతోంది..గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో నిమ్మకు ధరలేదు.. ఒక డజను కాయలు కొనాలంటే రూ.80ల నుంచి రూ.100 వరకు పలికే పరిస్థితి ఏర్పడింది.. అంటే సమానంగా ఆపిల్ పండ్ల రేటు పలుకుందని చెప్పవచ్చు.. వేసవి రోజు రోజుకు..

• వివరాలు 2లో

పురుగుల మందు... సేవించి భార్య మృతి

- భార్య మృతి జీర్ణించుకోలేక రైలు కింద పడి భర్త ఆత్మహత్య

దేవనకొండ,మే 28,ప్రభాతవార్త కడుపునొప్పి తాళలేక వివాహిత మహిళ పురు గుల మందు సేవించడంతో చికిత్స పొందుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కోలుకోలేక మృతిచెం దింది. భార్య మృతిని జీర్ణించుకోలేని భర్త కర్నూలు సమీపంలోని దూపాడు రైల్వేస్టేషన్ దగ్గర రైలు కింద పడి ఆత్మహత్య చేసుకు న్నాడు. మృతుల కుటు ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. దేవనకొండ మండలంలోని గుడిమిర్ళ గ్రామానికి చెందిన బోయ ముసలి రాముడు కుమారుడైన రంగనాయకులు పతి కొండ మండలం చిన్నహుల్తి గ్రామానికి చెందిన లతతో గత 18నెలల క్రితం వివాహమైంది. అయితే శనివారం కడుపునొప్పి తాళలేక లత(22)పురుగుల మందు సేవించింది. విషయం తెలుసుకున్న భర్త, కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం అర్ధరాత్రి సమ యంలో మృతిచెందింది. భార్య మృతిని జీర్ణించు కోలేని మృతురాలి భర్త రంగనాయకులు(28) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతులకి 10 నెలల పసిబాలుడు ఉన్నాడు. పసితనంలో ఏమీ తెలి యని ఆ చిన్నారి తల్లిదండ్రులను కోల్పోవడంతో అనాథ అయ్యాడు. ఇరువురు మృతితో కుటుంబ సభ్యులలో విషాదచాయలు అలముకున్నాయి. ఇరు కుటుంబాల సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. ఆత్మహత్య

మద్దికెర,మే 28,ప్రభాతవార్త మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామం నందు వైసిపి నాయకుడు ఏకైక కుమారుడు ప్రసాద్(28) సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆదివారం తన స్వగృహంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ప్రసాద్,సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా బెంగళూరులో విధులు నిర్వహిస్తూ రెండ్రోజుల క్రితం గ్రామానికి రావడం జరిగింది. కుటుంబంలో ఎంతో అన్యోన్యంగా పెరిగిన ప్రసాద్ ఆత్మహత్య చేసుకోవడం వెనుక అంతర్యం ఏమిటో తెలియడం లేదు. మిత్రులతో,గ్రామస్తులతో,కుటుంబంతో ప్రేమానురాగాల మధ్య పెరిగిన వ్యక్తి అన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మహమ్మద్ రిజ్వాన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. కొండంత కొడుకుని కోల్పోయి దు:ఖసాగరంలో ఉన్న వెంకటేష్‌కి ధైర్యం చెప్పారు. మద్దికెర మండల వైసిపి నాయకులు జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి,ఎంపిపి అనిత యాదవ్,సర్పంచ్ బండారు సుహాసిని,బండారు ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు,ఎంపిటిసిలు మరియు వార్డుమెంబర్లు,వైసిపి నాయకులు,కార్యకర్తలు ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వైఎస్ఆర్ ఓ వెలుగుదివిటీ..!

: డోన్‌లో వైఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి బుగ్గన

: వైఎస్ఆర్ అంటే ఓ చరిత్ర అంటూ కొనియాడిన మంత్రి

డోన్, మే 28, ప్రభాతవార్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన దివిటీయని రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజారెడ్డి కొనియాడారు. రెండు తెలుగురాష్ట్రాల్లో వైఎస్ఆర్ అంటే మర్చిపోలేని మార్పు చేయలేని ఓ చరిత్రయని ప్రస్తుతించారు. పట్టణంలోని కంబాలపాడ్ రోడ్ హైవేలో ఎక్స్‌రోడ్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని మంత్రి బుగ్గన ఆదివారం ఆవిస్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దపెట్టున వైఎస్ఆర్‌కు జోహార్లు అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా బుగ్గన వైఎస్ఆర్ చేసిన సంస్కరణలను, ఆయన చరిత్రను గుర్తుచేస్తూ మాట్లాడారు. కార్యక్రమంలో మీట్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ ఛైర్మన్ సహస్రశ్రీల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటిసి రాజ్‌కుమార్, వైస్ ఛైర్మన్ కోట్రికె హరికిషన్, జాకీర్‌హుస్సేన్, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ రామచంద్రుడు, సింగిల్‌విండో ప్రెసిడెంట్ తిరుమల్‌రెడ్డి, వైకాపా నాయకులు ముడియాల నాగభూషణం రెడ్డి, పోస్ట్ ప్రసాద్, టిఇ దినేష్‌గౌడ్, కురుకుందు హరిప్రకాష్, దుర్గం శేషశయన గుప్తా (సేనా), దారా హరినాథరెడ్డి, రైల్వే నాగేంద్ర, ఆర్ట్ రమణ, కాలేసా, నాగరాజు, పెద్దయ్య, కొత్త కోట శ్రీనివాసులు, కాంట్రాక్టర్ చంద్ర శేఖర్‌రెడ్డి, అడ్వకేట్లు శీలం భాస్కర్ నాయుడు, విశ్వనాథరెడ్డి , కంసలి నాగరాజు, కమలాపురం మధు, బొబ్బల శివరామిరెడ్డి, అశోక్, డీలర్ మహేశ్వరరెడ్డి, పెయింటర్ వెంకటేస్ తదితరులు పాల్గొన్నారు.

కడుపు కోతలు.. పేదల వెతలు..!

- ఒకప్పుడు వైద్యో నారాయణ హరి
- ఇప్పుడు ఆదాయమే గురి
- అవకాశమే ఆయుధం
- ఇష్టారాజ్యంగా ప్రైవేట్ హస్పిటళ్లలో ఆపరేషన్లు
- ప్రైవేట్ నర్సింగ్ హోంల దోపిడికి జిల్లా అధికారులు సహకరిస్తున్నారా.?



ఒకప్పుడు వైద్యో నారయణ హరి అంటూ ప్రజలు వైద్యులను దేవుళ్లతో సమానంగా గౌరవించేవారు. కానీ ప్రస్తుతం కొంతమంది వైద్యులు ఆదాయమే పరమావధిగా ఆలోచిస్తూ కాన్పులు చేసే విషయంలో తీసుకునే నిర్ణయాలు చూస్తుంటే వైద్యోనారాయణ హరి అనే మాట ప్రస్తుతం వైద్యో ఆదాయమే గురి అనే విధంగా తయారయిందని చెప్పవచ్చు. ఒకప్పుడు ఎటువంటి స్కానింగ్‌లు లేకుండానే మహిళలు సాధారణ ప్రసవం అయ్యేవారు. కానీ ప్రస్తుతం అన్ని ఆధునిక సదుపాయాలున్న అధిక శాతం మహిళలు ప్రసవించాలంటే ఆపరేషన్లే దిక్కయ్యాయి. ఇందుకు కొన్ని ఆరోగ్య సమస్యలు కారణమైతే, మరి కొన్ని మాత్రం కొంతమంది వైద్యులకు ఆదాయ మార్గం. ఇందుకు ముఖ్య కారణం అనేక ప్రైవేట్ హస్పిటల్‌లో గర్భిణీలకు కాన్పులు చేసే విషయంలో కొంతమంది వైద్యులు లేనిది ఉన్నట్లు చెబుతూ, సాధారణ ప్రసవాన్ని కూడా ఆపరేషన్ దాకా తీసుకు వెళుతూ, ఆదాయం కోసం ప్రజల భయాన్ని తమకు అనుకూలంగా మూర్చుకుంటూ లక్షలాధి రూపాయలు గడిస్తున్నారు.

ఎమ్మిగనూరు, మే 28 ప్రభాతవార్త: ఇటీవల కాలంలో ప్రైవేట్ హస్పిటల్‌లో గర్భిణీ స్త్రీలకు కాన్పులు చేసే విషయం లో చాలా వరకు ఆదాయానికి ప్రాధా న్యత ఇస్తున్నారు. కానీ ఎవరు అటు తర్వాత ఆ తల్లి పరిస్థితిని గురించి గానీ, ఆరోగ్యం గురించి కానీ పట్టించు కోవడం లేదనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది. గర్భిణీలకు సరైన సమయంలో నొప్పులు రాకపోయినా లేక వారు నిరక్షరాస్యులైన వారికి అనేక మాటలు చెప్పి, భయభ్రాంతులకు గురి చేసి, వారి భయాన్ని సొమ్ము చేసు కుంటూ వారిని ఆర్థికంగానూ, ఆరోగ్య పరంగాను కొందరు వైద్యులు కృంగదీ స్తున్నారనే విమర్శలు వెల్లువెత్తు న్నాయి. సమస్యలు ఉన్నప్పుడు ఆపరేషన్ చేయడంలో తప్పులేదు కానీ, సమస్యలు సృష్టిస్తూ ఆదాయం కోసం కొన్ని హస్పిటల్స్ అడ్డదారులు తొక్కుతూ ఆదాయం గడుస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ వైద్యశాలలో సాధారణ ప్రసవానికి మొదట ప్రాధాన్యత ఇస్తూ, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తల్లి బిడ్డ ప్రసవం దగ్గర నుండి ఇంటికి చేరే దాకా అన్ని వసతులు కల్పిస్తున్నా, ప్రజలు ప్రైవేట్ హస్పిటల్ మోజులో పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని హస్పిటల్‌లో ఇలా జరగకున్నా కొన్ని హస్పిటల్ లో మాత్రం సాదారణ ప్రసవాలు చేయడా నికి మనసు ఒప్పక, నయానో.. భయానో ఆపరేషన్లకు ఒప్పిస్తూ బాగానే సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సమస్య ఉన్నప్పుడు ఆపరేషన్ చేయడం సరే మరి సమస్య లేకుండా సృష్టించి గర్భిణీలకు కడుపు కోతలు మిగులుస్తున్నారు వైద్యులు అని గర్భిణీలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి నర్సింగ్ హోంలపై వైద్య,ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు దృష్టిసారించాలని, ప్రతి హస్పిటల్‌లో జరిగే ప్రసవాలపై దృష్టి సారించి నిఘా ఏర్పాటు చేయాలని, ఇలా అడ్డగోలుగా ఆపరేషన్ చేస్తూ ఆదాయమే పరమావధిగా పనిచేస్తున్న నర్సింగ్ హోంలపై చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాల నాయకులు స్పందన కార్యక్రమంలో ఫీర్యాదులు చేస్తున్నప్పటికి ఫలితం శూన్యం.

– ప్రైవేట్ నర్సింగ్ హోంల దోపిడికి జిల్లా అధికారులు సహకరిస్తున్నారా.?

బిడ్డ ఉమ్మనీరు తాగేసింది..మరోవైపు బిడ్డం అడ్డం తిరిగింది..అయినా ఏం పర్వాలేదు. మంచి ముహూర్తం చూసుకోండి ఆపరేషన్ చేయిస్తాం..లేదంటే తల్లికీ బిడ్డకు చాలా ప్రమాదం ఇది ప్రైవేట్ నర్సింగ్ హోంలో గర్భిణీల కుటుంబ సభ్యులకు వైద్యుల నోట వినిపించే హెచ్చరిక, ఒవైపు ప్రభుత్వం, మరోవైపు ఉన్నతాధికారులు సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యమివ్వాలని ఆదేశిస్తూ, ఆపరేషన్లు వద్దని హెచ్చరిస్తూనే ఉన్నారు. కానీ ప్రైవేట్ నర్సింగ్ హోంలలో ఇష్టారాజ్యంగా ఆపరేషన్లు చేసేస్తున్నారు. ప్రసవాల కోసం వెళ్లే గర్భిణీల కుటుంబం నుంచి వేలల్లో దండుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బిడ్డకు జన్మనివ్వటం తల్లికి పునర్జన్మతో సమానం. గర్భం దాల్చిన నుంచి బిడ్డకు జన్మనిచ్చేవరకు తల్లికి, కుటుంబ సభ్యులకు అందోళనగానే ఉంటుంది. ఈ భయాన్ని ఆసరా చేసుకొని ప్రైవేట్ నర్సింగ్ హోం వైద్యులు అవసరం లేకున్నా ఆదాయం కోసం ఆపరేషన్లు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. అదేవిధంగా చిత్తు కాగితాలపై బిల్లులు వేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ప్రైవేట్ నర్సింగ్ హోంలో జరిగే దోపిడికి సహకరిస్తున్నారా..? అని గర్భిణీల కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. గత కొన్ని నెలులుగా ఓ యువ విద్యార్థి సంఘం నాయకుడు ఎమ్మిగనూరు ప్రైవేట్ నర్సింగ్ హోంలో జరిగే దోపిడిపై నర్సింగ్ హోంలో ఆపరేషన్ చేయించుకున్న గర్భిణీల నుంచి బిల్లులు సేకరించి పూర్తి ఆదారాలతో జిల్లా అధికారులకు ఫీర్యాదు చేయడం జరిగింది. అయితే జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు ఆ ఫీర్యాదు దారుడికి ఫోన్ చేసి ఈరోజు, రేపు ప్రైవేట్ నర్సింగ్ హోంకు తనిఖీ చేసేందుకు వస్తున్నాము అంటూ ఇలా కాలక్షేపం చేస్తూ కన్నెత్తి కూడ చూడలేదని ఫీర్యాదు దారుడు ఆరోపించాడు. దీంతో విసుగు చెందిన ఫీర్యాదు దారుడు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులపై నేరుగా గత జిల్లా కలెక్టర్ కు ఫీర్యాదు చేశాడు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ నేను పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటానని తెలపడంతో ఫీర్యాదు దారుడు వెనుతిరిగాడు. అంతలోనే జిల్లా కలెక్టర్ బదిలీపై వెళ్లిపోవడం జరిగింది. దీ ంతో నూతనంగా భాద్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్‌కు విద్యార్థి సంఘం నాయకుడు స్పందన కార్యక్రమంలో పీర్యాదు చేయడం జరిగింది. అయితే నూతన కలెక్టర్ మాత్రం స ్పందన ఆర్జీకి త్వరితగతిన స్పందిస్తూ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ అధికారిణికి విచారణ నిమిత్తం ఆదేశాలు జారీ చేసింది. అయితే విచారణ నిమితం వచ్చిన అధికారులు ఫీర్యాదు దారుడు నుంచి నర్సింగ్ హోం దోపిడికి సంబంధించి నఖలు కాపీలను తీసుకెళ్లి జిల్లా అధికారులకు నివేదిక పంపినట్లు సమాచారం. అయితే జిల్లా అధికారులు స్ప ందించి ప్రైవేట్ నర్సింగ్ హోం లో జరిగే దోపిడి గుర్తించి చర్యలు తీసుకుంటారో..?లేదో వేచి చూడాల్సిందే మరి అంటున్నారు గర్భిణీల కుటుంబ సభ్యులు.

భక్తుల సందడితో కిక్కిరిసిన శ్రీశైలక్షేత్రం

శ్రీశైలంప్రాజెక్టు,మే28,ప్రభాతవార్త : అష్టదశ జ్యోతిర్ ్లింగక్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులతోశ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది.కాగా భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తు తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.కాగా మల్లన్న దర్శనాబాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో అలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి.ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందుల తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు.అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది.కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

శ్రీశైలంకు చేరుకున్న.. ఏపి రాష్ట్ర సమాచార కమీషనర్

శ్రీశైలంప్రాజెక్టు,మే28,ప్రభాతవార్త :

శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంకు ఆదివారం నాడు ఏపి రాష్ట్ర సమాచార కమీషనర్ రెపల్లే శ్రీనివాసరావు శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై శ్రీశైలంకు చేరుకున్నారు. ఈక్ర మంలోనే వారికి అతిది గృహం వద్ద సహాయ కార్యనిర్వహణాదికారి ఐ.ఎన్.వి.మోహన్ పుష్పగుచ్ఛం ఇచ్చి సాదర స్వాగతం పలికారు.కాగా సోమవారంనాడు శ్రీభ్రమరాంబా మల్లికారుజన స్వామివార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకోనున్నారు.

వేసవిలో ప్రకృతి దివ్య ఔషధాలు తాటినుంజలు..

- కూల్‌ఫ్రూట్స్ తాటినుంజలు...
- ఆరోగ్యానికి తాటినుంజలు ఎంతో మేలు...

గోనెగండ్ల మే 28 ప్రభాతవార్త : ఎండాకాలంలో వేడిమిని తట్టుకోవడానికి కూల్‌ఫ్రూట్స్, తాటినుంజలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తాయని యూనాని డాక్టర్ యస్ఏయస్ ఖాద్రి తెలిపారు.మంగళవారం డాక్టర్ ఖాద్రి మాట్లాడుతూ ... ప్రకృతిలో ఎన్నో వింతలు జరుగుతుంటాయని,దాని కారణంగా వచ్చే ప్రతి సమస్యకు విరుగుడు ఉండనే ఉంటుందని తెలిపారు. ఒక వైపు ఎర్రటి ఎండ మనుషులకు చెమటలు కక్కేలా చేస్తోందని,వడదెబ్బ ప్రతాపాన్ని చూపిస్తోందని చెప్పారు.దీని నుంచి బయటపడడానికి ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషధాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.వీటిలో మనకు వేసవిలో గుర్తుకు వచ్చేవి పుచ్చకాయలు,తాటినుంజలు,కొబ్బరినీళ్లు.ఇవి ఎండాకాలంలో ప్రజలు నీరసపడకుండా తక్షణ ఉపశమనం ఇస్తాయన్నారు.తాటినుంజలను వేసవిలో జనం తినడానికి చాలా ఇష్టపడతారని, వేసవిలో మాత్రమే తాటినుంజలు లభిస్తాయని తెలిపారు.వేసవిలో విరివిగా లభించే వీటి వల్ల మేలు కలుగుతుందని, దాహర్తిని తగ్గించి శరీరానికి చల్లదనాన్ని

అందిస్తాయని తెలిపారు.ఒక రకంగా చెప్పాలంటే తాటినుంజలను ఐస్ ఆపిల్ అంటారని,ఈఐస్ ఆపిల్‌లో బోలెడు హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయని తెలిపారు.ఇందులో ఐరన్, క్యాల్షీయం, వంటివి పుష్కలంగా ఉంటాయన్నారు.తాజాగా ఉంటే ఈ తాటినుంజలు జ్యూసీ లిచిఫ్రూట్‌లా ఉంటుందని, దీని తాజా లేలేత కొబ్బరిబొండంలా బెస్ట్ కలిగి ఉంటుందని తెలిపారు. కాలిన గాయాలకు,మచ్చలకు,దద్దుర్లు వంటి సమస్యలను నివారించేందుకు తాటినుంజలను తీసుకొని గుజ్జులా చేసి,అందులో కొద్దిగా పాలపొడి కలపాలని,ఆ మిశ్రమాన్ని ముఖానికి పూతలా రాసుకోవాలని చెప్పారు.కాసేపు అయ్యాక కడిగేయాలని,ఇలా తరచూ చేస్తుంటే చర్మం ప్రకాశవంతంగా మారుతుందన్నారు.తాటినుంజల వల్ల అలసట తీరుతుందని, బెస్ట్ హెల్త్ బెనిఫిట్స్ తాటినుంజలు ఉంటాయని తెలిపారు.తాటినుంజలు తినడం వల్ల పొట్ట సమస్యలను నివారించడంలో, న్యాచురల్ ట్రీట్‌మెంట్‌గా సహాయ పడుతుందన్నారు.అలసట,వేసవిలో ఇతర సీజన్‌ల కంటే ఈ సీజన్‌లో ప్రజలు ఎక్కువగా అలసటకు గురవుతుంటారని తెలిపారు.శరీరం నుంచి నీటిని కోల్పోవడం వల్ల వచ్చే నీరసం, వచ్చే అలసటను తాటినుంజలు నివారించి శక్తిని అందిస్తాయని చెప్పారు.జీర్ణ సమస్యలు నివారించడంలో ఎన్స్‌ట్రేల్ థెరపీగా వీటిని ఉపయోగిస్తారని వివరించారు.

చెట్టు దిగనంటున్న నిమ్మ..!

(మొదటి పేజీ తరువాయి) :
ముదురుతుండడంతో ప్రతి ఇంటిలో నాలుగైదు కాయలైన పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.. సామాన్య, మధ్య తరగతి వర్గాల వారు టెంకాయ పాలు, ఖరీదైన శీతలపానీయాలు తాగలేక పోయినా కాస్త చక్కెర నీళ్లలోకి నిమ్మకాయను పిండుకుని లేదా మజ్జిగలో కొంచెం నిమ్మరసం వేసుకుని సేవించాలనుకుంటారు.. అంతేకాక ఎండలో తిరిగి వచ్చినా. నీరసంగా ఉన్నా ఉప్పు, నిమ్మరసం, చక్కెర కలుపుకుని త్రాగితే ఓఆర్ఎస్ లాగా పనిచేస్తుందని వైద్యులు తెలుపుతున్నారు.. ఇలాంటి ఉపయోగాలున్న నిమ్మకాయను కూడా సగటు మనిషి కొనే పరిస్థితి లేకుండా పోయింది..చివరికి సాధువులు మంత్రించేందుకు కూడా నిమ్మకాయ దొరకడం లేదు..

వర్షాలతోనే తగ్గిన దిగుబడి:
నిమ్మకాయల దిగుబడి దాదాపు 60 శాతానికి తగ్గడానికి ప్రధాన కారణం గత ఏడాది కురిసిన అధిక వర్షాలేనని ఉద్యానవన శాఖాధికారులు, రైతులు చెబుతున్నారు.. ఎక్కువ భూమిలో వేర్లుకు తగడం వల్ల కొన్ని వేర్లు కుళ్లిపోవడం, వేరుపురుగు ఆశించడం లాంటి కారణాలతో కూడా దిగుబడి తగ్గినట్లు చెబుతున్నారు.. గతంలో బాగా దిగుబడి వచ్చినా మొదటి కరోనాలో రవాణా సరిగా లేక కొనేవారు లేక చెట్లమీదనే కాయలు వదిలేసి రైతులు తీవ్రంగా నష్టపోయారు.. ఈ ఏడాది అనూహ్యంగా ధర పెరిగినా కాపు లేకపోవడంతో రైతుకు కూడా కాసుల వర్షాలు అనుకున్నంతగా కురవలేదు.. ముందులాగా కాపు వచ్చి ఉంటే నిమ్మరైతు జిల్లాలో పెద్ద రాజు అయ్యే వాడు..ఇప్పుడు అత్యంత మాత్రంగా కాపు వచ్చినా రైతుల్లో కొంత సంతృప్తి వ్యకం అవుతోంది.. కాకపోతే ప్రతి ఏటా వేసవి తాపం తీర్చి మనిషి శరీరంలో రోగ నిరోధక శక్తి పెంచే ఆరోగ్యకరమైన నిమ్మపండు ఈ సారి సామాన్యులకు అందని ద్రాక్షపండే అయ్యిందని చెప్పవచ్చు..

బడుగు,బలహీన వర్గాలకు పెద్దపీఠ వేసిన ఎన్‌టి రామారావు

ఆదోని రూరల్,మే 28,ప్రభాతవార్త : విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు,బలహీన వర్గాలకు పెద్దపీఠ వేశారని మాజీ ఎంపిపి మురళీ,టిడిపి నాయకులు వడ్డేమాన్ గోపాల్,రాముడు,బిటి శ్రీనివాస్,గిరిధర్,రామకృష్ణ, సాధిక్ వలి,బద్రిస్వామి,వెంకటరాముడు,శ్రీనివాస్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ నేపథ్యం లేని వెనుకబడిన వర్గాల కులాల వారికి అందులోనూ చదువుకున్న యువతకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. యనమల రామకృష్ణుడు,కెఈ కృష్ణమూర్తి, చింతకాయల అయ్యన్న పాత్రుడు,కిమిడి కళా వెంకట్రావు,కింజరాపు, ఎర్రన్నాయుడు వంటి బిసి నేతలు ఈ విధంగా రాజకీయాల్లోకి వచ్చిన వారేనన్నారు. ఆ రోజుల్లో ఎంపిపిలుగా పనిచేసిన చాలామంది బిసి నేతలు ఆ తర్వాతి కాలంలో ఎమ్మెల్యేలు,ఎంపిలు కూడా కాగలిగారన్నారు. బిసి వర్గాలకు సంక్షేమ పథకాల్లో కూడా ఎన్‌టిఆర్ 20శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. పలువురు పాల్గొన్నారు.

మెప్మా అధ్వర్యంలో రుతుస్రావ దినోత్సవం

నంద్యాల టౌన్, మే 28, ప్రభాతవార్తః నంద్యాల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధ్వర్యంలో రుతుస్రావ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా స్వయం సహాయ సంఘాల మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెప్మా సమావేశ మందిరంలో స్వయం సహాయ సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో రుతుస్రావ సమయంలో మహిళలు ఎదుర్కొనే ఇబ్బందుల గురించి వివరిస్తు ఆ సమయంలో ఎలాంటి జాగ్రత్తలుతీసుకోవాలో వివరిస్తు వైద్య, ఆరోగ్య సిబ్బంది మహిళలకు పలు సూచనలు సూచించారు. ఈకార్య క్రమంలో మెప్మా అధికారులు సుజాత, సరళా దేవి, మెప్మా సిబ్బంది, ఎఎన్ఎంలు, పట్టణ సమాఖ్య ప్రతినిధులు, ఆర్పీలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొనా ్నరు.

ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు

కర్నూలు న్యూసిటి, మే 28, ప్రభాతవార్తః తెలుగు చలన చిత్ర నటులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీ.శే.నందమూరి తారక రామారావు శతజయంతి కార్యక్రమాలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షులు గున్నా మార్క్, తెలుగుయువత పార్లమెంటు అధ్యక్షులు ఎస్ అబ్బాస్‌ల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని స్థానిక వార్డు కార్పొరేటర్ రమణమ్మ అవిష్కరించారు. జిల్లా పార్టీ అవరణలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళ్లు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పార్టీ వాణిజ్యవిభాగం అధ్యక్షులు ఆర్ బాబురావు ప్రజలకు స్వీట్లు పంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మకుటంలేని కథానాయకుడిగా అన్ని పాత్రలు అవలీలగా పోషించి ప్రజల మన్ననలు పొందడమే కాకుండా రాముడుగా కృష్ణుడుగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నారన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో తెలుగుదేశం పార్టీని 1982 మార్చి 29న స్థాపించారని తాను పార్టీని స్థాపించినది మొదలుకొని రాష్ట్రంలో ప్రజా సమస్యలు స ్వయంగా తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్రం మొత్తం కలియ తిరిగి 1983లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించారన్నారు.కార్యక్రమంలో రాజ్యలక్ష్మీ, హయాత్‌బీ, విజయలక్ష్మీ ఆర్ సుశీలమ్మ, కె పరమేష్,బి రామాంజనేయులు, ఆర్య శంకర్, యన్ ఉపేంద్ర చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆలూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా గుమ్మనూరు నారాయణ ప్రమాణస్వీకారం

ఆలూరు,మే 28,ప్రభాతవార్త : ఆలూరు మార్కెట్‌యార్డు నూతన ఛైర్మన్‌గా గుమ్మనూరు నారాయణ నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సోమవారం ఉదయం పట్టణంలోని ఇబ్రహీం కళ్యాణ మండపం నందు ఆలూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,మంత్రి తనయుడు యువనేత గుమ్మనూరు ఈశ్వర్‌లు హాజరవుతారన్నారు. కావున ఆలూరు నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల్లో ఉన్న రైతులు,వైస్ ఛైర్మన్, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు,వైసిపి నాయకులు,జడ్‌పిటిసి,ఎంపిపి, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,సొసైటీ ఛైర్మన్లు,మండల కన్వినర్లు,పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న వారు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నిరంతరం ప్రజలతో మమేకం కండి

కర్నూలు మున్సిపల్, మే 28, ప్రభాతవార్తః ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్ పేర్కొన్నారు. స్థానిక కే కే భవన్ నందు ఆదివారం సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జి రామకృష్ణ అధ్యక్షత నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒకవైపు ధరలను పెంచుతూ ఇంకోవైపు కులం, మత పేరుతో తగాదాలు సృష్టించి హిందూ ముస్లింల మధ్య , హిందూ దళితుల మధ్య చిచ్చుపేపి బిజెపి రాజకీయ లబ్ధికోసం ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రతిఇంటికి సిపిఎం కార్యకర్తలు పోయి ప్రజలను చైతన్య పరచాలని ఎం ఎ గఫూర్ కార్యకర్తలకు పిలుపునిచ ్చారు. బిజెపి దేశభక్తి ముసుగులో దేశాన్ని అమ్మెస్తా ఉందని ఆయన వివరించారు. కర్నాటకలో కాంగ్రెస్ గెలుపునకు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు ఐక్యమై ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి ప్రభుత్వం యొక్క విధానాలను ఎండగట్టి ప్రజల్లో చైతన్యపరిచి కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటువేసేవిధంగా అక్కడ కృషిచేశారని తెలిపారు. మనం కూడ బాబు, జగన్, పవన్ అనే ఆంధ్రప్రదేశ్ బిజెపికి వ్యతిరేకంగా ప్రజలను సంఘితం చేసి చైతన్యపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి రాముడు, రాజశేఖర్, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు సాయిబాబా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా మార్ట్ పేరుతో దోచుకున్న అధికారులు

పత్తికొండ,మే28,ప్రభాతవార్త: పత్తికొండ పట్టణంలో మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేస్తామని మహిళా మార్ట్‌ను కూడా ఏర్పాటు చేయలేదన్నారు.ఒక్కొక్క 8 గ్రూపు నుండి రూ.4వేలు వసూళ్లు చేయడం జరిగింది.జిల్లా అధికారులు,వెలుగు అధికారులు మహిళా మార్ట్ పేరుతో డబ్బులు వసూళ్లు చేసి ఎక్కడ కూడా ఏర్పాటు చేయలేకపోయారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకు ఒక మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో వెలుగు అధికారులు ప్రతి నియోజకవర్గంలో మహిళా మార్ట్ పేరుతో దోచుకున్నారు తప్ప మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేయలేకపోయారన్నారు.గతంలో కూడా వెలుగు అధికారులు మెడికల్ షాపును ఏర్పాటు చేస్తామని అప్పుడు కూడా మహిళల నుండి డబ్బులు వసూళ్లు చేయడం జరిగిందన్నారు.వెలుగు అధికారులు మహిళలను మోసం చేస్తున్నారన్నారు.ఒక్కొక్క మహిళా గ్రూపు నుండి రూ.4వేలు వసూళ్లు చేస్తుండడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.తక్షణమే ఇలాంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని మహిళలు,మహిళా సంఘాలు కోరుతున్నాయి.

రక్తదానం ప్రాణదానంతో సమానం : జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి

అవుకు,మే28,ప్రభాతవార్త: స్వర్గీయ చల్లా భగీరథరెడ్డి జయంతి సందర్భంగా అవుకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.మొదటగా అవుకు పట్టణంలోని చల్లా ఘాట్ వద్ద స్వర్గీయ చల్లా రామకృష్ణారెడ్డి,స్వర్గీయ చల్లా భగీరథరెడ్డిల సమాధుల వద్ద చల్లా కుటుంబ సభ్యులు ఘననివాళులర్పించారు.అనంతరం పట్టణంలోని జెడ్పీహెచ్ హైస్కూల్‌లో దివంగతనేత చల్లా భగీరథరెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి ప్రారంభించారు.అనంతరం చల్లా పార్టీ కార్యాలయం నుండి చల్లా కుటుంబ సభ్యులు,కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున ర్యాలీగా వెళ్లి ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో అభిమానులు,ప్రజలతోపాటు అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి కూడా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చల్లా భగీరథరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆమె తెలియజేశారు.రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆమె తెలిపారు.ఈ శిబిరంలో రక్తదానం చేసిన వారికి పండ్లు,జ్యూస్‌లను ఆమె అందజేశారు.ఈ కార్యక్రమంలో చల్లా ప్రభాకర్‌రెడ్డి,చల్లా రామేశ్వరరెడ్డి,చల్లా చరణ్‌రెడ్డి,చల్లా విక్రాంత్‌రెడ్డి,చల్లా చైతన్యరెడ్డి,చల్లా రాజ్యాభిషేక్‌రెడ్డి, జూనియర్ చల్లా రామకృష్ణారెడ్డి మరియు చల్లా టీమ్,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అమోఘం

-మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే కాటసాని

కర్నూలు మున్సిపల్, మే 28, ప్రభాతవార్తః గ్రామ, వార్డు వాల ంటీర్ల సేవలు అమోఘం అద్భుతమంటూ నగర మేయర్ బి వై రాయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అభివర్ణించారు. ఆదివారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలో మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి మేయర్, ఎమ్మెల్యే హాజరయ్యారు. మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామ వార్డు వలాంటీర్ వ్యవస్థ ద్వారా లంచాలకు తావులేకుండా అర్హులందరికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. అవినీతికి అస్కారం లేకుండా ప్రజలకు పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతోనే వాలంటీర్ వ్యవస్థ ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారన్నారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుసో ్తందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఇంటికి చేరవేయడంతో ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధాన కార్యకర్తలుగా వ్యవహరిస్తున్న వాలంటీర్ల సేవలను కొనియాడారు. గ్రామ రాజ్యం సాధించడానికి ముఖ్యమంత్రి సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. అనంతరం అర్బర్ పరిదిలోని 48 సచివాలయ వాలంటీర్లలో ఇద్దరికి సేవరత్న, 734 మందికి సేవ మిత్ర అవార్డులతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, స్టాండింగ్ కమిటీ సభ్యులు వైజ అరుణ, సాన శ్రీనివాసులు ఉప కమిషనరు రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయుల సమ్మేళనం..ఆనంద వేళ..

మద్దికెర,మే 28,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలోని కెవిఆర్ జడ్‌పిహెచ్ హైస్కూల్ నందు 1986-87మెట్రిక్యులేషన్ బ్యాచ్ సంబంధించిన పూర్వ విద్యార్థిని,విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనం అంగరంగ వైభవంగా తోటి మిత్రులను గురువులను అలనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆదివారం నాడు అందరి మధ్య గడపడం జరిగింది. గురువును మించిన దైవం లేదు అంటూ అలనాటి విద్యార్థులు ఏకమై విద్యాబుద్దులు నేర్పించిన గురువులను స్మరించుకుంటూ వారి యొక్క నైపుణ్యాన్ని స్మృతిని తెలియజేస్తూ ఒకతాటిపై ఏకమై స్మరించుకోవడం జరిగింది. అలనాటి విద్యార్థులలో గొప్ప హోదాలో ఉన్నటువంటి విద్యార్థి,విద్యార్థినీలు చూసి అలనాటి గురువులు ఆనంద భాష్పాలు వెదజల్లడం జరిగింది. మనిషి వ్యక్తిత్వం బట్టి వ్యవస్థ రూపొందుతుంది. సమాజంలో మనిషి విలువలతో కూడిన వ్యవస్థను రూపొందించాలన్నదే ఉపాధ్యాయుని యొక్క లక్ష్యం అలనాటి ఉపాధ్యాయులపైన మేము వృత్తికి న్యాయం చేయనప్పుడు వ్యవస్థకు ఏ విధంగా న్యాయం చేకూరుస్తామని ఉద్దేశ్యంతోనే ఆనాడు ఉలితో శిల్పి ఏ విధంగా ఆకారాన్ని రూపొందిస్తారో ఆనాడు మిమ్ములను కూడా అదే ఉద్దేశ్యంతోనే ఒక రూపాన్ని రూపొందించాలనే ఉద్దేశ్యంతో విద్యాబుద్దులు నేర్పించి సమాజానికి చిరునామాగా మీరు ఉండాలని మిమ్మల్ని జ్ఞానవంతులుగా రూపొందించాలన్నదే మా లక్ష్యం అని ఆనాటి గురువులు తెలిపారు. అలనాటి విద్యార్థులు వారి యొక్క కుటుంబ సభ్యుల మధ్య సంతోషకరమైన వాతావరణాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమంలో అలనాటి గురువులు వీరరాఘవశర్మ,గోపాలకృష్ణ,నాగేశ్వరరావు, భాజాహుస్సేన్, తిమ్మప్పతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్మీకులలో మౌలిక మార్పు కోసం న్యాయవాదుల సమ్మేళన సమావేశం

- టిడిపి లీగల్ సెల్ నాయకుడు వీరన్ననాయుడు

ఆదోని,మే 28,ప్రభాతవార్త : వాల్మీకులలో మౌలిక మార్పు కోసం న్యాయవాదుల సమ్మేళన సమావేశం కార్యక్రమంలో కర్నూలులోని సూరజ్ గ్రాండ్ హోటల్(బళ్లారి చౌరస్తా)నందు నిర్వహించినట్లు టిడిపి లీగల్ సెల్ నాయకుడు వీరన్ననాయుడు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రధానంగా రాష్ట్రంలో వాల్మీకులు అన్ని రాజకీయ పార్టీలకు జెండాలు మోసి ఓట్లు వేసే యంత్రాలుగా పని చేయకూడదని మనల్ని గుర్తించే రాజకీయ పార్టీలకే మనం మద్దతు ఇవ్వాలన్నారు. అలాగే రాయలసీమ జిల్లాల్లో ఉన్నటువంటి వాల్మీకులకు అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే ్యలు,ఎంపి సీట్లు జనాభా నిష్పత్తి దామాష పద్ధతి ప్రకారం ఇవ్వకుంటే మేము స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి మా ఉనికి చాటుకుంటామన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు వాల్మీకి ప్రజలు,మేధావులు, న్యాయవాదులు అందరు కలిసికట్టుగా తిరుగుబాటు చేస్తామన్నారు. కర్నూలులో మొట్టమొదటిగా ఆత్మీయ సమ్మేళన సమావేశానికి హాజరైన వందలాది మంది న్యాయవాదులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగభూషణం నాయుడు,వెంకటేశ్వర్లు, ఇంద్రజ,మీనుగ కుమారి,ఆనంద్, మల్లికార్జున,మైరాముడు,సూర్య నారాయణ, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం చేయడం తగదు

పత్తికొండ,మే 28,ప్రభాతవార్త : ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం చేయడం తగదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్‌లు విమర్శించారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో దళిత హక్కుల పోరాట సమితి పత్తికొండ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం రంగన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగించారు. అనంతరం దళిత హక్కుల పోరాట సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు భీమలింగప్ప,సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్,పట్టణ కార్యదర్శి రామాంజనేయులు,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి,చేతివృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కారన్న,రైతుసంఘం తాలుక కార్యదర్శి పెద్ద ఈరన్న,వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

- బీసీ ఇందిరారెడ్డి

బనగానపల్లెరూరల్,మే28,ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని బనగానపల్లె మాజీ ఎమ్మెలే ్య బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు.ఈ మేరకు బనగానపల్లె మండలంలోని కైప గ్రామానికి చెందిన కొంత మంది యువకులు వేసవి కాలంలో ఆటల పై ఎంతో మక్కువగా ఆడుకోవాలనే నేపథ్యంలో వారు వచ్చి క్రికెట్ కిట్ కావాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,వారి సతీమణి బీసీ ఇందిరారెడ్డిని సంప్రదించడం జరిగింది.ఇందుకు వారు వెంటనే స్పందించి ఆదివారం మాజీ ఎమ్మెల్యే స్వగృహం నందు యువకులకు క్రికెట్ కిట్లను బీసీ ఇందిరారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ప్రశాంతతోపాటు శారీరక దృఢత్వం కలుగుతుందని ఆమె తెలిపారు.అదే విధంగా క్రీడల్లో బాగా రాణించడం వల్ల వారి తల్లిదండ్రులకు,గ్రామానికి,పాఠశాలలకు మంచి పేరు వస్తుందని ఆమె పేర్కొన్నారు.క్రీడాకారులను ప్రోత్సాహించడంలో తామెప్పుడు ముందుంటామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కైప గ్రామ యువకులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ బైక్ ర్యాలీ

బనగానపల్లె,మే28,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం ఉదయం 8 గంటలకు బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామ శివార్లలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం నుంచి అప్పలాపురం,కైప,జేఎం టాకీస్, పాతబస్టాండ్ మీదుగా అవుకు మెట్ట వరకు భారీఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆదివారం వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి తెలియజేశారు.ఈ ర్యాలీలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఆయన తనయుడు,వైసీపీ యువనాయకుడు కాటసాని ఓబుళరెడ్డిలు పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ బైక్ ర్యాలీ అవుకుమెట్ట చేరుకున్న తరువాత బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ మేరకు బనగానపల్లె మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,వైసీపీ అనుబంధ సంఘాల కన్వీనర్లు,సభ్యులు,వైసీపీ అభిమానులు,కాటసాని అభిమానులు అందరు పెద్దఎత్తున పాల్గొని బైక్ ర్యాలీ,బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి కోరారు.

శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలంప్రాజెక్టు,మే28,ప్రభాతవార్త : శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా)ఆదివారంనాడు కె.నీరజ,కూచిపూడి కళానిలయం,కర్నూలు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహగణపతి,గజవదనా బేడువే,శివాష్టకం,అఖిలాండేశ్వరి తదితర గీతాలకు ఎస్.హిమశ్రీదేవి, జ్వాల, కె.భవ్యశ్రీ,జె.శరణ్య,తదిరతులు నృత్యప్రదర్శన చేసారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయనృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

ఘనంగా ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు

బనగానపల్లెరూరల్,మే28,ప్రభాతవార్త: విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకల్లో బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం పాల్గొన్నారు. రాజమహేంద్రవరంలోని వేమగిరిలో నిర్వహిస్తున్న స్వర్గీయ ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకల్లో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డితో కలిసి రాయలసీమ సలాంతోపాటు నియోజకవర్గానికి చెందిన టీడీపీ ముఖ్యనాయకులతో కలిసి పాల్గొన్నారు.ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో తాను పాల్గొనడం సంతోషంగా ఉందని రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ సలాం,నంద్యాల పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి ఎ ర్రబోలు పవన్‌కుమార్‌రెడ్డిలతోపాటు తదితర టీడీపీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

శకపురుషునికి శత జయంతి నీరాజనాలు

మద్దికెర,మే 28,ప్రభాతవార్త : తెలుగు జాతి నుదిటిపైన చెరిగిపోని సంతకం,సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్,ప్రజలే దేవుళ్లు..సమాజమే దేవాలయంగా..జీవించిన మహానుభావుడు,ఆంధ్రుల ఆరాధ్యదైవం,తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక,విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని టిడిపి టౌన్ అధ్యక్షుడు గద్దం రామాంజనేయులు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ లక్ష్మీనారాయణ,శివ,మాజీ

ఘనంగా ఎన్టీయార్ జయంతి

ప్యాపిలి మే28 ప్రభాతవార్త: దివంగత ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీయార్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్టీయార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేసిన ఎన

బిసిల పార్టీ టిడిపి....రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపు తథ్యం

-మహానాడులో నంద్యాల నాయకులు

నంద్యాల విద్య, మే 28, ప్రభాతవార్తః రాష్ట్రంలో బిసిలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి సంక్షేమానికి బాటలు వేసినది టిడిపి పార్టీయే నని రాష్ట్ర టిడిపి బిసిసెల్ అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్సీ బిటి నాయుడు పుట్టిన రోజు సందర్భంగా 51 సంవత ్సరాల్లో అడుగుపెడు తున్న కారణంగా ఆయన సుఖ సంతోషాలతో మరిన్ని పదవులు అలంకరించాలని కోరుతున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టిఆర్ శతజయంతి వేడుకలు రాజమహేంద్రవరం లో ఘనంగా జరుగుతున్నాయని లక్షలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్టిఆర్ ఒక యుగపురు షుడని పేర్కొన్నారు. ఆయన శతజయంతి వేడుకలు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్వర్యంలో టిడిపి ఎమ్మెల్యే బాలకృష్ణ, మాజీ మంత్రి నారా లోకేష్ల సమక్షంలో ఈకార్యక్రమాలు ఘనంగా నిర్వహించామన్నారు. టిడిపి ప్రభుత్వంలో బిసిలు వెన్నుముకగా నిలిచారని బిసిల పార్టీగా ఉందని వైసీపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాబోయే రోజుల్లో టిడిపి పార్టీ ఘనవిజయం సాధించడం తథ్యమన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని అపలేరని నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వస్తున్న స్పందన చూసి వైసీపీ నాయకులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. సైకో పాలనకు చరమగీతం పాడాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నంద్యాల టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మిద్దె చిన్న వుశేన్, రైతునగర్ గోపీ, 3వ

వార్డు ఇంచార్జీ ఇక్బాల్, ఎస్టీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వందేళ్ల మహానీయుడికి వందనం

ఆత్మకూరు,మే 28,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వందేళ్ళ సంధర్భంగా ఆ మహానీయుడుకి వందనం అంటూ టి.డి.పి.నాయకులు ఘనంగా నివాళీలు అర్పించారు. ఆదివారం ఎన్.టి.ఆర్. శత జయంతి పురస్కారించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించి కేక్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసుకున్న నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్.టి.ఆర్.శతజయంతి వేడుకలు

వెలుగోడు,మే 28,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్వస్థాపకులు కీ.శే. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వెలుగోడు రిజర్వాయర్ వద్ద వున్న ఎన్.టి.ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా టిడిపి సీనియర్ నాయకులు అమీర్హంజా మాట్లాడుతు అనాడు రామారావు వెలుగోడు వద్ద రిజర్వాయర్ నిర్మించి మద్రాసు వారికి తాగు నీరు అంధించి ఈ ప్రాంతానికి వేల ఎకరాలకు సాగు నీరు అంధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలుగుజాతికి వన్నె తెచ్చిన మహానీయుడు ఆయన అడుగుజాడలలో టిడిపి కార్యకర్తలు పనిచేసి 2024లో మన ప్రభుత్వం వచ్చేలా పని చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మాజీ సర్పంచ్ కలాం, మాజీ ఎం.పి.పి.ఎల్లాల కృష్ణుడు, డా.జాకీర్హుశ్శేన్, బోరెల రమణారెడ్డి, సూర్య నారాయణరెడ్డి, వివిధ గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి ఎన్టిఆర్

ఆస్పరి,మే 28,ప్రభాతవార్త : పేదల ఆశాజ్యోతి ఎన్టిఆర్ ఆశయాలను నెరవేర్చాలని మాజీ సొసైటీ డైరెక్టర్ క్రిష్ణయాదవ్,టిడిపి సీనియర్ నాయకులు తిమ్మన్న, రామచంద్రారెడ్డిలు అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కు ముందు ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి స్వర్గీయ నందమూరి తారకరామారావు బడుగు,బలహీన వర్గాల కోసం పార్టీని ప్రవేశపెట్టి పేదప్రజల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. పార్టీ స్థాపించిన 9నెలలకే ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టి రికార్డు నెలకొల్పిన ఘనత ఎన్టిఆర్దే అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. 2024లో తెదేపాను అఖండ మెజార్టీతో గెలిపించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసగౌడ్,ఎంపిటిసి రహంతుల్లా,సతీష్ కుమార్,మహేష్,రాఘవేంద్ర,బద్రి,నాగన్న,తాయన్న,రాఘవేంద్ర,రాజు,వెంకటేష్,అక్బర్ ,మారేష్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైయస్ఆర్ సెంటనరీ హాల్లో స్పందన కార్యక్రమం

నంద్యాల, మే 28, ప్రభాతవార్తః ప్రజల నంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం పట్టణంలోని వైయస్ఆర్ సెంటనరీ హాల్లో స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్జిలాని సమూన్ ఆదివారం తెలిపారు. స్పందన కార్యక్రమానికి ఉదయం 9.30 గంటలకు జిల్లా అధికారులందరు హాజరు కావాలని కలెక్టరు తెలిపారు. అలాగే జిల్లా కే ంద్రంతో పాటు మండల,నియోజకవర్గ, డివిజన్స్థాయిలో కూడ యధాతదంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. స్పందన కార్యక్రమంలో గత వారం నుంచి వినూత్న రీతిలో ప్రత్యేక చర్యలు చేపట్టామని ఇందకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని ఆయన అదేశించారు.

ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయండి

దేవనకొండ,మే 28,ప్రభాతవార్త : ఈ నెల 30వ తేదీన పత్తికొండలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేయనున్న సభను మండల నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,రైతులు,మహిళలు పెద్దఎత్తున పాల్గొని సభను జయప్రదం చేయాలని మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,జడ్పిటిసి సభ్యులు రామకృష్ణ,ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబాలు కోరారు. ఆదివారం స్థానిక గెస్ట్హౌస్ నందు వారు విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 30న సిఎం ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు అవుతుందని రైతు రాజ్యం ఏర్పడి నాలుగేళ్లు అవుతున్నందున రైతులకు ఇదే రోజున రైతుభరోసా పంపిణీ చేసి రైతులపై ఉన్న అభిమానాన్ని వైసిపి ప్రభుత్వం చూపించిందన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి మంచి వర్షాలు పడి రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన ఎరువులు అందించిన ఘనత సిఎం జగన్దేనన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు అరుణ్కుమార్, చంద్రన్న,రామాంజనేయులు,బాబు,కోఆప్షన్ సభ్యులు జుబేర్ సాహెబ్,మహేష్,వైసిపి నాయకులు తిరుమలేష్,రాఘవేంద్ర,బజారి,రంగన్న, మహాలింగడు,పరమేష్,లింగన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు గ్రంథాలయం రావడానికి అలవాటుచేసుకోవాలి

- గ్రంథాలయ అధికారిణి

వగిడ్యాల, మే 28,ప్రభాతవార్త : విద్యార్థులు గ్రంథాలయానికి రావడానికి అలవాటు చేసుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో అదివారం వేసవి విజ్ఞాన శిభిరం నిర్వహించారు.గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి రావడానికి దినచర్యగా అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయంలో అందరికి అన్నిరకాల పుస్తకాలు ఉన్నాయన్నారు. మీకు నచ్చిన పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చన్నారు. "హద్దు మీరిన అశ " అనే కథను విద్యార్థుల చేతచదివించి విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో వివరించారు. చెస్, క్యారమ్స్, రింగ్ అట, పిల్లలకు అడించారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్స్, బిస్కెట్లు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్గీయ నందమూరి తారక రామారావుకు ఘననివాళి

బేతంచెర్ల,మే28,ప్రభాతవార్త: నటసార్వభౌముడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా ఆదివారం పోలూరు బ్రదర్స్ కార్యాలయం నందు,టీడీపీ కార్యాలయం నందు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు పార్టీకి చెందిన వివిధ సామాజిక వర్గాల నాయకులు,కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా యల్ల నాగయ్య మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఒ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి నటనలో దేవతలకే ప్రతిరూపంగా పౌరాణికంలో రాణించిన ఎన్టీఆర్ రాజకీయాల్లోను తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి సత్తాను నలుమూలల చాటిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరు తెలుగువారి గౌరవాన్ని చాటిచెప్పేందుకు ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే పోలూరు బ్రదర్స్ కార్యాలయంలోను టీడీపీ నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి,శ్రీనివాసరెడ్డిలు పూలమాలలువేసి నివాళులర్పించారు.టీడీపీ కార్యాలయంలో మైనార్టీ నాయకులు జాకీరుల్లాబేగ్,అంజాద్,ఎంఎస్ తదితరులు నివాళులర్పించడం జరిగింది.ఆయా కార్యక్రమాల్లో టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాయక్,మండల ఐటీడీపీ అధ్యక్షులు మాధవ్, వై.వి.మురళీకృష్ణ,రామేశ్వరుడు,ఎండూరి మహేష్,రాము,ఆవుల రామకృష్ణ,టైలర్ రాముడు,రామ్మూర్తి,నంద్యాల మధు,గూటం శివ,కౌన్సిలర్లు రామగోపాల్,రామాంజనేయులు, అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్శాఖ అధికారులకు అభినందనలు

ఆదోనిటౌన్, మే28, ప్రభాతవార్త ; మండలంలోని మండిగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని శాంతి ఎస్టేట్ కాలనీలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని శనివారం వార్త దినపత్రికలో వార్త ప్రచురితమయ్యింది. ఇందుకు స్పందించిన విద్యుత్శాఖ అధికారులు స్పందించి వెంటనే కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఏఈ నాగభూషణం దగ్గర ఉండి సమస్యను పరిష్కరించారు. ఇందుకు శాంతి ఎస్టేట్ కాలనీవాసులు, వెల్లాల మధుసూదనశర్మ విద్యుత్శాఖ అధికారులకు, ఏఈ నాగభూషణం, లైన్మెన్ సోమేష్కు కృతజ్ఞతలు తెలిపారు.

చాగలమర్రి వాసికి భారత్ గౌరవ్ సన్మాన్ అవార్డు

చాగలమర్రి,మే28,ప్రభాతవార్త: చాగలమర్రి పట్టణానికి చెందిన డబ్ల్యుహెచ్ఆర్సీ(వరల్డ్ హ్యుమన్ రైట్ కౌన్సిల్)నేషనల్ ఆర్గనైజ్ కార్యదర్శి మౌలానా అబ్దుల్ మజీద్ ఆరిఫ్కు భారత్ గౌరవ్ సన్మాన్ అవార్డు దక్కింది.ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో డబ్ల్యుహెచ్ఆర్సీ నిర్వహించిన జాతీయస్థాయి ఐదవ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్గనైజేషన్ తరుపున ఉత్తమ సేవలు అందించిన అబ్దుల్ మజీద్ ఆరిఫ్ను గుర్తించి అవార్డును ప్రదానం చేశారు.లక్నోలో అక్కడ స్థానిక జడ్జిలు,న్యాయవాదులు,ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఆదివారం అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా చరవాణి ద్వారా అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ డబు ్యుహెచ్ఆర్సీ ఏర్పాటుచేసిన అవార్డుల కార్యక్రమానికి ఎంపికకావడం సంతోషంచదగ్గ విషయమని తమ ఆర్గనైజేషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఈ అవార్డు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు.అవార్డు అందుకున్న మజీద్ ఆరిఫ్ను పలువురు అభినందించారు.

యువకుడు అదృశ్యం

చాగలమర్రి,మే28,ప్రభాతవార్త: చాగలమర్రి పట్టణంలోని మల్లెంవీధికి చెందిన పునీత్ కుమార్ ఈనెల 23వ తేది నుంచి అదృశ్యమైనట్లు బాధితుడు తండ్రి వాసుదేవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ రమణయ్య ఆదివారం తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణానికి చెందిన వాసుదేవయ్య పోస్టల్ డిపార్ట్మెంటల్లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు.అతని చిన్న కుమారుడైన పునీత్ కుమార్ స్థానిక వాసవి డిగ్రీ కళాశాలలో అటెండర్గా విధులు నిర్వహించేవారు.ఈనెల 23వ తేదిన

మధ్యాహ్నం కాలేజికి వెలుతున్నానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని ఈ విషయం పై బంధువుల ఇళ్లల్లో,చుట్టుపక్కల గాలించినా ఆచూకీ లభ్యంకాలేదని ఎస్ఐ రమణయ్య తెలిపారు.బాధితుడు తండ్రి వాసుదేవయ్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.పునీత్ కుమార్ ఆచూకీ తెలిసినవారు 9121101168కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ పేర్కొన్నారు.

మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

హోళగుంద,మే 28,ప్రభాతవార్త : మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు మల్లప్ప స్వామి, మహేష్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. బళ్లారికి చెందిన మహిళా భక్తురాలు ప్రతి మెట్టుకు బండారు,కుంకుమ అంటిస్తూ గిరిపైకి మోకాళ్లపై ఎక్కారు. భక్తుడు సాష్టాంగ నమస్కారం చేస్తూ గిరిపైకి ఎక్కాడు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్.టి.ఆర్.శత జయంతి వేడుకలు

కొత్తపల్లి,మే 28,ప్రభాతవార్త: మండల కేంద్రమైన కొత్తపల్లి స్వీర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామ సర్పంచి లక్ష్మిదేవి ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా నందమూరి తారకరామారావు తెలుగు ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుదిశలా వ్యాపింప చేసిన మహోన్నత నాయకుడని, ముఖ్యమంత్రిగా బడుగు బలమీన వర్గాల కోసం ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్యాదవ్, శివరాముడు, మల్లికార్జున నాయక్, వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

31న క్యాడెట్ జిల్లా జూడో జట్టుకు ఎంపిక పోటీలు

నందికొట్కూరు,మే 28,ప్రభాతవార్త: ఈ నెల 31వ తేదీన పట్టణంలోని శ్రీనవనంది హైస్కూల్ లో ఉదయం10 గంటలకు జిల్లా జూడో జట్టుకు ఎంపిక పోటీలు నిర్వహించబడునని జిల్లా జూడో సంఘం సి.ఇ.ఓ. బి.శ్రీధర్, అధ్యక్షులు ఎస్.శ్రీధర్రెడ్డి, కార్యదర్శి బి.శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికకు హాజరయ్యే బాలురు, బాలికలు ఆధార్ కార్డు, జనన దృవీకరణ పత్రం, 5 పాస్పోటోలతో హాజరు కావాలని వారు తెలిపారు. సీనియర్ వయోపరిమితి 15 ఏళ్ళ నుండి 18 ఏళ్ళు ఉండాలని, ఈ పోటీలో వివిధ క్యాటగిరిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా జూడో జట్టుకు ఎంపికైన క్రీడాకారులు జూన్ నెల 4,5,6,7 తేదీలలో తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి క్యాడెట్ జూడో పోటీలో పాల్గొంటారని తెలిపారు. బాలుర విభాగంలో -50 కేజీ, -55కేజి, -60 కేజి, -66కేజి, -73కేజి, -81కేజి, -90కేజి, +90కేజి, బాలికల విభాగంలో -40కేజి, -44కేజి, -48కేజి, -52కేజి, -57కేజి, -63కేజి, -70 కేజి, +70కేజి, క్యాటగిరీలలో పోటీలు జరుపబడుతాయని వారు తెలిపారు.

ప్రభుత్వ మరుగుదొడ్డి స్థలాన్ని అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి

నందికొట్కూరు,మే 28,ప్రభాతవార్త: పట్టణంలోని వాల్మీకినగర్, వడ్డేపేట ప్రజలక 1979లో ఆనాటి ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వం భూమిని కొని పట్టాలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా బడి, గుడి, కొరకు, అలాగే మహిళలకు మరుగుదొడ్డి కొరకు స్థలాన్ని కేటాయించి నిర్మాణం చేయడంతో వసతిలేని స్తానికులు దానిని ఉపయోగించుకుంటున్నారు. అలాంటే స్థలాన్ని కూడ కౌన్సిలర్లు అమ్ముకోవడం దారుణమని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు వై.నరసింహుల్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్తానిక మహిళలతో కలిసి నిరసన తెలిపారు. మున్సిపాల్టి అధికారులు స్పంధించి వెంటనే అమ్మిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు డివిజన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లుగౌడ్, ఈశ్వరమ్మ, మహేశ్వరి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బదిలీలకు అన్ని ఖాళీలను చూపాలి

- ఫ్యాప్టో చైర్మన్ ఎస్ గోకారి

కర్నూలు విద్య, మే 28, ప్రభాతవార్తః ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం కర్నూలు విద్యాశాఖ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన ప్రదర్శన కార్యక్రమంలో సర్వీసు నిబంధనల మేరకు ఉపాధ్యాయుల పదోన్నతులకు, రెండు ఇక్రిమెంట్లు మంజూరు చేయాలని, పదోన్నతులను మాన్యువల్ విధానంలో జరపాలని, బదిలీల జిఒ నం.47లో ఉన్న అసంబద్దాలను తొలగించాలని పోస్టులను బ్లాక్ చేయకుండా బదిలీలకు అన్ని ఖాళీలను చూపాలని కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఫ్యాప్టో ఎస్ గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పరిశీలకులు, ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న, ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్రావు, జి హృదయరాజులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం అమలులో 3,4,5 తరగతులు ఉన్నత పాఠశాలలో విలీనం చేసిన సందర్భంగా రాష్ట్రంలో 34 వేల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తామని చెప్పి చివరికి 11 వేలు అని మాటమార్చి తీరా చుస్తు రాష్ట్రవ్యాప్తంగా గత అక్టోబర్లో 5800 మాత్రమే అనేక ఎస్జీటి పోస్టులను రద్దుచేసి బదిలీలు, పదోన్నతులు జరిపే నిమిత్తమై గత అక్టోబర్లో ఉపాధ్యాయుల నుంచి విల్లింగ్ నాట్ విల్లింగ్ తీసుకున్నారని జిఒ నం.187లో ఉన్న అసంబద్దాలపై వేల కొలది ఉపాధ్యాయులు కోర్టు మెట్లక్కడంతో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఫ్యాప్టో చైర్మన్ మాధవస్వామి, ఎస్ టి యు నుండి టి కే జనార్థన్, ప్రసన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుంకులా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవం

జూపాడు బంగ్లా, మే 28 ప్రభాతవార్త : మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని సుంకులా పరమేశ్వరి ఆలయ తొమ్మిదోవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఉదయం ఆలయంలో గణపతి పూజ,పుణ్యావాచకం, నవగ్రహ పూజ, అష్టదిక్పాలక పూజ, పంచామృతాభిషేకం మంగల హారతి నిర్వహించారు.సోమవారం నవగ్రహ పూజ, లక్ష్మీ గణపతి పూజ,సుదర్శన హోమం,అభిషేకార్చనలు నిర్వహించనున్నారు. మంగళవారం తెల్లవారు జామున 3 గంటల నుండి 4 గంటల వరకు అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన,బలిహరణ తదితర పూజలు నిర్వహించనున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎంపిడిఓగా పదోన్నతి పొందిన మణిమంజరి

జూపాడు బంగ్లా, మే 28 ప్రభాతవార్త : మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఈఓపిఆర్డీగా పనిచేస్తున్న మణమంజరి ఎంపిడిఓగా పదోన్నతి పొందారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈఓఆర్డీల పదోన్నతిలో భాగంగా ఆమెకు ఈ అవకాశం దక్కింది. ఈ మేరకు పదోన్నతి ఉత్తర్వులు ఆదివారం అధికారులు జారీ చేశారు.

ఎన్టిఆర్ శతజయంతి సందర్భంగా ప్రాతకోటలో ఉచిత కంటివైద్యశిభిరం

వగిడ్యాల, మే 28,ప్రభాతవార్త : ఎన్టి రామారావు శతజయంతి సందర్భంగా టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సహకారంతో పగిడ్యాల మండలం ప్రాతకోటలోని ప్రాథమిక పాఠశాల సంతమార్కెట్ దగ్గర సర్పంచ్ పిట్టల శేషమ్మ, డాక్టర్ పి.నాగశేషులు అధ్వర్యంతో అదివారం ఉచిత కంటిరీక్షా శిభిరాన్ని సర్పంచ్ పిట్టల శేషమ్మ ప్రారంభించారు. కర్నూలు శాంతిరామ్ లేజర్ కంటి వైద్యశాల కంటి వైద్యనిపుణులు డాక్టర్ వెంకటసాయి నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలకు మంచి స్పందన లభించింది. 127మందికి కంటిపరీక్షలు చేశారు. అందులో 26మందికి శుక్లాలు, 6మందికి కంట్లో పొర ఉన్నట్లు నిర్ధారించారు. వీరికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు వైద్యనిపుణులు డాక్టర్ వెంకటసాయి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటసాయి మాట్లాడుతూ నయనం ప్రధానం కావున కళ్లపట్ల తగిన శ్రద్ద ఎంతో అవసమని కంటికిగాయమైనా ఇబ్బందిఉన్నా నిర్లక్ష్యం వహించరాదనీ కంటివైద్యులను సంప్రదించి తగిన వైద్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల శేషమ్మ, డాక్టర్ పి.నాగశేషులు, అప్తాలమిక్ అసిస్టెంట్ ఇమామ్బాబు, అర్గనైజర్ నవీన్, భరత్, షాషావలి, నాగలింగడు, మధు పాల్గొన్నారు. శాంతిరామ్ లేజర్ కంటి వైద్యశాల వారు ఉచితంగా కంటి వైద్యశిభిరంలో కంటిపరీక్షలు చేసికంట్లో శుక్లాలు ఉన్నవారికి శాంతిరామ్ లేజర్ కంటి వైద్యశాలలో ఉచితంగా శస్త్రచికిత్సత్వరంలో చేస్తున్నందుకు సర్పంచ్ పిట్టల శేషమ్మ, డాక్టర్ పి.నాగశేషులు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉచితంగా కంటిపరీక్షలు చేయించిన సర్పంచ్ పిట్టల శేషమ్మ, డాక్టర్ నాగశేషులును గ్రామస్తులు అభినందించారు.

ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

చాగలమర్రి,మే28,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ప్రజల ఆరాధ్యదైవమైన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలను ఆదివారం చాగలమర్రిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నంద్యాల పార్లమెంట్ బీసీసెల్ స్పోక్ పర్సన్ తల్ల నాగరాజు యాదవ్ మాట్లాడుతూ దివంగత నందమూరి తారక రామారావు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల మనస్సుల్లో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు.అంతేకాకుండా ఈ రోజు రాజకీయం ప్రజలకు దగ్గరకు అయిందంటే అది ఎన్టీఆర్ చొరవేనని నిరుపేద,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,అణగారిన వర్గాలకు రాజకీయ,సామాజిక రిజర్వేషన్ల ద్వారా వారిని అభివృద్ధి చేసి చైతన్యవంతులుగా నిలిపారన్నారు.అలాంటి మహానీయుడిని స్మరించుకోవడం మనందరి బాధ్యత

వైఎస్సార్‌సీపీలో చేరిక...

బనగానపల్లె,మే28,ప్రభాతవార్త:
బనగానపల్లె పట్టణంలోని 6వ వార్డు పరిధిలోని స్థానిక ఖాజీవాడకు చెందిన కొంత మంది ముస్లిం మైనార్టీ కుటుంబాలు రహిమాన్,ఖాదర్, హమీద్, షంషీర్, సత్తార్,ఖాదర్ బేగ్‌లు స్వచ్ఛందంగా వచ్చి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి వైసీపీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రహిమాన్, షంషీర్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు అదే విధంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరడం జరిగిందన్నారు.అదే విధంగా కులవివక్షత లేకుండా,రాజకీయ వివక్షలేకుండా, మతాలకు,కులాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమం,అభివృద్ధి అదే విధంగా ఈ మధ్యకాలంలో అప్పుడెప్పుడో బ్రిటిష్ కాలం నాటి కాలువలు పాడైపోవడంతో చిన్న వర్షం కురిస్తే చాలు మురికి నీరు ఇళ్ల ముందర ఆగేవని తద్వారా దుర్వాసనతో ఖాజీవాడలో ఇబ్బందులు పడేవారమని వారు పేర్కొన్నారు.వీటన్నింటిని గమనించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మా ఇళ్ల ముందరే ఖాజీవాడలో సుమారు సగానికి పైగానే కొత్త కాలువలను నిర్మించడంతో

వైఎస్సార్‌సీపీకి ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, ఆసిఫ్, కరీమ్, సికిందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్లు

పత్తికొండ,మే28,ప్రభాతవార్త: పత్తికొండ పట్టణం మరియు మండలంలో విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఏ ట్రాన్స్ ఫార్మర్‌కు కూడా రక్షణ లేకుండాపోయింది.జూన్ 1వ తేదిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్న సందర్భంగా విద్యుత్‌శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్ల చుట్టు శుభ్రం చేస్తూ రక్షణ లేకపోవడంతో ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉందని పట్టణ ప్రజలు,మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.ప్రతి పోల్ దగ్గర లూజ్ కనెక్షన్లు,వైర్లు తెగిన దగ్గర ఫిట్ చేస్తున్నారు తప్ప రక్షణగోడ ఏ ట్రాన్స్ ఫార్మర్‌కు లేకుండాపోయిందన్నారు.ఏడీ అండ్ ఏఈల నిర్లక్ష్యం వల్లనే ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ కరువైందన్నారు.పట్టణంలోని 30-40 వరకు ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నప్పటికి కూడా ఒక్క ట్రాన్స్ ఫార్మర్‌కు కూడా రక్షణగోడ లేదన్నారు.జిల్లా అధికారులు పత్తికొండ మీద చిన్నచూపు చూస్తూ ట్రాన్స్ ఫార్మర్ల దగ్గర చెట్లు,కంపలు తొలగిస్తున్నారు తప్ప అదే చెట్లకు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.జిల్లా యంత్రాంగం తూతూ మంత్రంగానే సీఎం కార్యక్రమానికి విధులు నిర్వహిస్తున్నారు తప్ప ఎక్కడ కూడా రక్షణగోడ నిర్మాణాలు చేపట్టలేదన్నారు.తక్షణమే ఇలాంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని పట్టణ మరియు మండల ప్రజలు కోరుతున్నారు.

అక్రమ ఇసుకను తరలిస్తున్న 4 ట్రాక్టర్లు పట్టివేత

– కేసు నమోదు చేసిన ఎస్సై ఎ.పి శ్రీనివాసులు

కోడుమూరు, మే 28, ప్రభాతవార్త ఃి కోడుమూరు హంద్రీ నది సమీపంలో క్రిష్ణగిరి మండలం పొతుగల్లు గ్రామానికి చెందిన నాలుగు ట్రాక్టర్లు అనుమతులు లేని చోట అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాటిని కోడుమూరు ఎస్సై ఎ.పి శ్రీనివాసులు పట్టుకొని స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతించిన ప్రదేశాలలో మాత్రమే ఇసుకను వినియోగించుకోవాలన్నారు. నిషేదిత ప్రాంతాలలో అక్రమ ఇసుక తరలింపు విషయంలో తాము ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

నంద్యాల క్రైం, మే 28, ప్రభాతవార్తఃి రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఎంవిఐ రవిచంద్రనాయక్, ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్ అధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్టు ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండడం వంటి రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం తప్పనిసరి అని డిఎస్పీ పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీప్పవని హెచ్చరించారు. అజాగ్రత్తగా నడిపి ప్రాణామిదికి కొనితెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు నడిపేటప్పుడు కుటుంబ సభ్యులను గుర్తుచేసుకొని వ్యవహరించాలని తెలిపారు. ఆటోల్లో పెద్ద పెద్ద సౌండ్ పెట్టుకోవడం వల్ల వెనుకనుండి వచ్చే వాహనాలు ఢీకొట్టి ప్రమాదం ఉందన్నారు. జాగ్రత్తగా వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలన్నారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు..ఓ ఆవు మృతి

ఎమ్మిగనూరు క్రైం,మే 28 ప్రభాతవార్త:

ఎమ్మిగనూరు పట్టణంలో, మండల పరిధిలోని వేరు వేరు స్థలాల్లో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఎ క్రకోట సమీపంలో ట్రాలీ ఆటోను ఆర్టీసి బస్సు ఢీ కొట్టింది. దీంతో ఇద్దరికి గాయాలు కాగా, ఓ ఆవు మృతి చెందింది. అదేవిధంగా ఎమ్మిగనూరులోని నేషనల్ హైవే రోడ్డుపై అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టి బోల్లా పడ్డ ఇన్నోవా కారు, స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు బళ్లారి నుండి మంత్రాలయంకు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఇలా వేరు వేరు స్థలాల్లో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ప్రమాదంలో గాయపడ్డ వారిని ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తీసుకువచ్చారు. ఈ సంఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వెంటరాని కుటుంబం - పేదలే ఆమెకు కొండంతా అండ..

: ఘనంగా భర్త మొదటి జయంతి వేడుకలు

నంద్యాల,మే 28,ప్రభాతవార్తప్రతినిది
రాజకీయాల్లో తన మన అనే బేదము లేదు రాజకీయము వరిస్తుందంటే బందవుత్వము, అన్న వదిన, మరది, తమ్ముడు, మామా, బావ అనే బందుత్వాలకు తావు అండదు రాజకీయమనే పదవి ముందు ఇలాంటివి అన్ని పై పెదవుల వరకు మాత్రము పని చేస్తాయి. కొన్ని ఏళ్ల పాటు ఒక వెలుగు వెలిగిన ఇంటి పెద్ద మనిషి మరణాంతము అ పదవి ఇంటిలో పురుషులు ఉన్నంత వరకు సైలెంటుగా సాగుతుంది. కాస్త మగ తోడు లేక పోతే అది ఒక్క సారిగా గుప్పుమంటుంది అలాంటిదే అక్కడ జరుగుతుంది. రేనాటి గడ్డంలో అయనంటే ఒక్క క్రేజి ఉండేది.అయన మాటలు వినాలన్నా అయనను చూడాలని తపన పడే వ్యక్తులే ఉంటారు.అయన స్పీచ్ వింటే వినుగు రాదు కాని ఒక విదముగా చెప్పాలంటే ఒళ్లు జలదరిస్తుంది.అయనే చల్లా రామకృష్ణారెడ్డి అయన మరణాంతము అయన కుమారుడు చల్లా భగీరథ్‌రెడ్డి తండ్రి వారసత్వము పుచుకుని ఎమ్మెల్సీగా ఎన్నికల కాగా అయన మరణాంతము అయన సతీమణి శ్రీలక్ష్మి వారసత్వము ప్రకటించుకుని ముందుకు సాగుతుంటే ఒక అడుగు ముందుకు వేస్తే నాల్గు అడగు వెనుకకు లాగుతున్న వైనము ప్రస్తుతము అక్కడ సాగుతున్నట్లు సమాచారము.వివరాలోకి వెళ్లితే చల్లా రామకృష్ణారెడ్డి అంటే తెలియని వ్యక్తులు ఉండరు. అయన మొదటి నుండి ఒక విలక్షణమైన వ్యక్తి కొన్ని పద్దతులు పాటించే వ్యక్తి అయన మొదటి సారిగా పాణ్యం తెలుగు దేశం పార్టి పోటీ చేసి విజయము సాదించారు అనంతరము కొన్ని కారణాల వల్ల పక్కన పెట్టి తిరిగి డోన్‌లో కూడా పోటీ చేశారు.జ అనంతరము నంద్యాల పార్లమెంటకు కూడ ఖపోయి చేశారు ఒకానొక సమయంలో స్వర్గీయ భూమానాగిరెడ్డి వెంట నడిచి నామినేషన్ వేయించారు అనంతరము కోవెలకుంట్ల నియోజక వర్గానికి పోటీ చేసి రెండు సార్లు కాంగ్రెస్ తరుపున విజయం సాగించారు అనంతరము డిలిమిటేసన్ బనగానపల్లెగా రూపుదాల్చడము ఎఒపి విడి పోవడము లాంటివి జరిగాయి అనంతరము తెలుగు దేశంలో చేరి సివిల్ సప్లయ్ చైర్మగా కొనసాగారు అనంతరము వైసిపిలో చేరి కాటసాని విజయానికి కృసి చేశారు అనంతరము ఎమ్మెల్సీగా కొనసాగారు.కరోనా అమహానేతకు తీసుకుపోగా అయన వారసుడు చలా భగీరథ్‌రెడ్డి ని ఎమ్మెల్సీగా ఎంపిక చేశారు అనయతో పాటు అయన సతీమణి చల్లా శ్రీలక్ష్మి అవుకు జెడ్‌పిటిసి సభ్యురాలు ఎన్నికల కావడము జరిగింది.ఇలాంటి తరుణంలో అయన కూడా సర్గస్తులు కావడము జరిగింది.దీనితో మామ అశయాల కోసం భర్త పౌరుషాన్ని అందిపుచ్చుని చల్లా అశాయాలను నేరవేర్చడానికి నేనున్నాంటు వీరవనితగా ముందు సాగుతుంది. అయితే అకుటుంబము చాలా మంది అమెకు సహకరించడము లేదని సమాచారము.అయిన అమె మాత్రము తగ్గేది లేదు. అంటు ప్రజలతో మమేకమౌతు ముందుకు సాగుతున్నారు. చాలా సమయాల్లో అమెపై దాడులు కూడా జరిగాయి,ఈతరుణంలో సియం అమెకు సెక్యూటి కూడా కల్పించారు.దీనతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు, జగనన్నకు చెబుదామం అనే కార్యక్రమాలోఅమె చురుగ్గాట పాల్గొంటు అందరి మనన్నలు పొందుతున్నారు. అయితే అమె

వెంట పేదలు నడుస్తున్నారు.నిత్యము అమె కార్యాలయంలో ప్రజలు క్యూలైనులో వచ్చి సమస్యలు చెబుతున్నారు. ఇలాంటి తరుణంలో అదివారము అమె భర్త చల్లా భగీరథ్‌రెడ్డి మరణాంతము మొదటి జయంతి వేడుకలు అవుకు ఘనంగా నిర్వహించారు అసుపత్రి మెగా రక్తదాన శిబిరము ఏర్పాట్లు చేశారు అలాగే రోగులు పండ్లు బ్రెడ్లుపంసినీ చేపట్టారు అనంతరము యువకులు క్రికెట్ పోటీలు ఏర్పాట్లు చేసి మొదటి రెండవ మూడవ నాల్గు బహుమతులు ఏర్పాటు చేసి భర్త జయంతి వేడుకలు అంగాంగ వైభవముగా నిర్వహించారు.

సీమ ప్రజల గండె చప్పుడు.. సిద్ధేశ్వరం అలుగు ప్రాజెక్టు

: సీమ ప్రజల గండె చప్పుడు.. సిద్ధేశ్వరం అలుగు ప్రాజెక్టు



జూపాడు బంగ్లా, మే 28 ప్రభాతవార్త
రాయల సీమ ప్రజల గుండె చపుడు ... ప్రజల హృదయ స్పందన..సిద్ధేశ్వరం అలుగు ప్రాజెక్టు అని రాయలసీమ జల సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథ రామిరెడ్డి అన్నారు. జూపాడుబంగ్లాలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అలుగు నిర్మాణం వల్ల దాహార్తి తీరడమే గాక సాగునీరు లభిస్తుందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా ,పారిశ్రామికంగా సీమ అభివృద్ధి చెందుతుందన్నారు,2016 సంవత్సరం మే 31 వ తేదిన సిద్ధేశ్వం వద్ద అలుగు నిర్మాణం కోసం రాయలసీమ జల సాధన సమితి శంకు స్థాపన చేసిందన్నారు. చట్టబద్దమైన నీటి హక్కుల కోసం రాయల సీమలో ఉద్యమ స్పూర్తిని రగిల్చిన సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 7 వ వార్షికోత్సం సందర్భంగా మే 31 రాత్రి 6 గంటల నుండి జూన్ 1 ఉదయం 10 గంటల వరకు సిద్ధేశ్వరం అలుగు ప్రజా జాగరణ దీక్ష చేపడుతున్నామన్నారు. శ్రీశైలం రిజ్వాయర్‌లో కనీస నీటి మట్టం 854 అడుగులు ఉండేలా సిద్ధేశ్వరం ప్రజా అలుగు శంకుస్థాపన స్పూర్తితో సాధించామన్నారు. ఉద్యమాలతో సాధించిన హక్కుల అమలు పట్ల నిర్లక్ష్యంగా ఉన్న పాలకులు, వాటి అమలు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న ప్రతి పక్ష పార్టీల వైఖరిని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా విమర్శించారు. సిద్ధేశ్వరం అలుగు ప్రజా జా గరణ దీక్షను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు చంద్రశేఖరరెడ్డి, మోక్షేశ్వర్, సంజీవరెడ్డి, నెట్టూరి సుధాకర్,నాగిరెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, అంజి,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డ భారీ వృక్షం

– పట్టించుకోని అధికారులు

ఉయ్యలవాడ, మే 28, ప్రభాతవార్తఃి మండలంలోని బోయలకుంట్ల – జమ్ములమడుగు జాతీయ రహదారి రూపనగుడి గ్రామ చెరువు దగ్గర 10 రోజుల క్రితం వీచిన బలమైన గాలులకు ఈపెద్ద వృక్షం రోడ్డుకు అడ్డంగా పడింది. అయితే ఇంతవరకు ఆ చెట్టును రోడ్డు మీద నుంచి తొలగించలేదు. వచ్చిపోయే వాహనాలకు ఇబ్బందికరంగా మారింది. డబుల్‌రోడ్డు కావడంతో ఒకవైపుచెట్టు అడ్డంగా పడడంతో ఇరువైపు రావాల్సిన వాహనాలు ఒకేవైపుగా రావడంతో వాహనాల డ్రైవర్లు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా చెట్టును తొలగించాలని కోరుతున్నారు.

ఇష్టపడి చదివితే విజయం తథ్యం

– యువరత్న ప్రతిభా పురస్కార్‌కు ఎంపికైన 595 మార్కులు సాధించిన విద్యార్థిని

నంద్యాల విద్య, మే 28, ప్రభాతవార్తఃి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే అత్యధిక మార్కులు సాధ్యమవుతాయని అందుకు నిదర్శనమే ఈ విద్యార్థిని అని కళారాధన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డా.మధుసూధన్‌రావు, డా.రవికృష్ణలు పేర్కొన్నారు. కళారాధన ముగింపు వేడుకల్లో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, కమిషనరు రవిచంద్రారెడ్డి, రిటైర్డు ఇన్‌స్పెక్టర్ డా.అబ్రహం లింకన్, రామకృష్ణ విదా ్యసంస్థల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి, గురురాఘవేం ద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర ్భంగా రిటైర్డు జిల్లా విద్యాశాఖాధికారి ప్రముఖ విద్యావేత్త గుర్రాల రామకృష్ణయ్య పురస్కారాలను అందజేశారు. పట్టణంలోని గుడ్‌షెప్పర్డ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని 595 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంగా నిలిచినందుకు యువరత్న ప్రతిభ పురస్కారం, జాజి ఓలివియా రత్నాలకు ఇచ్చి ఘనంగా సత్కరించారు. పిల్లలకు చదువుతో పాటు కళల పట్ల ఆసక్తి పెంచాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపచంలో వత్తిడి తట్టుకొని ప్రశాంతంగా మానసిక ధైర్యంతో విజయాలు సాధించాలంటే కళలు, క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు. గుడ్‌షెప్పర్డ్ పాఠశాల విద్యార్థి యువరత్న పురస్కార్‌కు ఎంపికైన జాజి ఓలివరత్న తల్లిద ండ్రులు డా.జి ఇమ్మానియేల్ సామేల్ పీటర్, తల్లి మేరి కుమారిలు ఈపాఠశాలలో చదవడంతో మాకు ఈ అవకాశం దక్కిందని పేర్కొన్నారు. ఎంపికైన విదా ర్థిని పాఠశాల ప్రిన్సిపాల్ జేస్సీపాల్‌తో పాటు అధ్యాపక బృందం, తల్లిదం డ్రులు ఘనంగా సత్కరించారు. గతంలో జిల్లా కలెక్టరుతో కూడ మా పాఠశాల విద్యార్థులు ప్రశంస పత్రాలు అందుకున్నారని వారు తెలిపారు.

జూన్ 2 నుంచి పదవ తరగతి పరీక్షలు

నంద్యాల, మే 28, ప్రభాతవార్తఃి
రాష్ట్రవ్యాప్తంగా జూన్ 2వ తేది నుంచి పదవ తరగతి అడ్వాన్స్‌డ్‌పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టరు దేవేందర్‌రెడ్డి అదేశాలు జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి మర్రెడ్డి అనురాధ తెలిపారు. జూన్ 2వ తేది ఫస్ట్ ల్యాంగేజి, జూన్ 3న సెకెండ్ ల్యాంగేజ్, 5న ఇంగ్లీషు, 6న మాథ ్స, 7న సైన్స్, 8న సోషల్, 9న ఫస్ట్ ల్యాంగేజి పేపర్ (కాంపొజిట్ కోర్సు) ఓఎస్ఎస్ మెయిన్ ల్యాంగేజ్ పేపర్-1, 10న ఓఎస్ఎస్ మెయిన్ ల్యాంగేజ్ పేపర్-2 ఉంటాయి. పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు నిర్వహిస్తారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడియల్ తరగతుల నిర్వహణ ఏర్పాటు చేశామని ఉపాధ్యాయులు ఫెయిల్ అయిన విద్యార్థులను కష్టపడి చదివిస్తున్నారని తెలిపారు.

పరీక్షలు నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
పరీక్షా కేం ద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చీఫ్‌లు, డిపార్టుమెంట్‌లు, ఇన్విజిలెటర్లు ఏవరు కూడ ఫోన్‌లు ఉపయోగించకూడ దన్నారు.
ఏప్రిల్‌లో జరిగిన పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించామని అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు కూడ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ ఇచ్చిన అదేశాల మేరకు, పోలీస్, రెవిన్యూ సహకారంతో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్‌కార్డులు

- మొదటి విడతగా 305 మంజూరు : జిల్లా కలెక్టరు

నంద్యాల, మే 28, ప్రభాతవార్తఃి
జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్‌మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. 2023-24 సంవత ్సరానికి నూతన జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల జారీపై జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం డిఐపిఆర్ఓ మల్లిఖార్జున అధ్యక్షతన నిర్వహించారు. కలెక్ట రు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత ్సరాల కాలపరిమితితో జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరు నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులు జీఓ నం.38 జనరల్ అడి ్మనిస్ట్రేషన్ (ఐఅండ్‌పిఆర్) డిపార్టుమెంటు తేది 30-03-2023న జారీచేశారు. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీఓలోని నిబంధనల మేరకు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ద్వారా అర్హతలు గలిగిన పాత్రికేయులకు అక్రిడేషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కలెక్టరు తెలిపారు. నిబంధనల ప్రకారం డాక్యుమెంట్స్ సమర్పించిన ప్రతిఒక్కరికి అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలన్నారు. ఈమేరకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్‌మీడియాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు, పిరియాడికల్స్, వెటరన్ పాత్రికేయులలో అన్ని నిబంధనలు పూర్తిచేసిన వారికి మంజూరు చేశామన్నారు. మొదటి విడతలో 305 మందికి అ క్రిడేషన్లు మంజూరు చేసినట్లు కలెక్టరు తెలిపారు. త్వరలోనే కార్డులు మంజూరు చేస్తామన్నారు. ప్రస్తుతం అక్రిడేషన్ మంజూరు కానీవారికి జిఓలోని నిబంధనల మేరకు సంబంధిత డాక్యుమెంట్స్ అన్ని అన్‌లైన్ ద్వారా సమర్పించిన మీదట తదుపరి కమిటీ సమావేశంలో పరిశీలించి అ క్రిడేషన్‌లు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉమ్మడి జిల్లాలో బస్సు పాస్‌లు వర్తించేలా అనుమతికి చర్యలు తీసుకోవాలని ఆర్టీసి రీజినల్ మేనేజర్ శ్రీనివాసులును కలెక్టరు సూచించారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాసుల విషయంలో నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని రైల్వే స్టేషన్ మేనేజర్ వహాబ్, వెంకటాద్రి దొరస్వామికి సూచించారు. సమావేశంలో మీడియా

అక్రిడేషన్ కమిటీ కన్వీనర్ డిఐపిఆర్ఓ మల్లిఖార్జునయ్య, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఎ బాలమద్దిలేటి (సాక్షి) ఎస్ జయప్రకాష్ (వార్త), సాయివర్మ (టివి-9)తో పాటు గృహనిర్మాణాశాఖ ఈఈ మాధవరావు, కార్మికశాఖ ఆర్టీసి, రైల్వేశాఖ, ఆరోగ్యశ్రీశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆర్ పాంపల్లెలో ఘనంగా గంగమ్మకు బోనాలు

ఉయ్యలవాడ, మే 28, ప్రభాతవార్తఃి ఉయ్యలవాడ మండలంలోని ఆర్ పాంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మదేవాలయానికి 16 రోజుల క్రితం గంగమ ్మ జాతర నిర్వహించారు. జాతర అనంతరం 16 రోజుల పండుగ ఆదివారం గ్రామంలో బోనాలు మేళతాళాలతో తీసుకొని వెళ్లి ప్రత్యే ్క పూజలు